# కార్పొరేట్‌కు దీటుగా సర్కారు బడులు

- 'మన ఊరు-మన బడి'తో సకల వసతులు
- కాంగ్రెస్ పాలనలో విద్యారంగం
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



ధర్మారంలో మార్కెట్‌లో అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్

ధర్మారం,అక్టోబర్ 4: ప్రభుత్వం ప్రారంభించిన 'మన ఊరు-మన బడి' ద్వారా సర్కారు బడులు కార్పొరేట్‌కు దీటుగా రూపుదిద్దుకున్నాయని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. బుధవారం ధర్మారంలో రూ.21.75 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఆర్ అండ్‌బీ రోడ్డు విస్తరణ, బస్టాండ్ , వ్యవసాయ మార్కెట్‌లో అభివృద్ధి పనులను ప్రారంభించి మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. రచ్చపల్లి స్కూల్‌లో మన ఊరు-మన బడి కింద పూర్తయిన పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రూ.7,729 కోట్లతో రాష్ట్రంలోని 33 శాతం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించామన్నారు. తరగతి గదులు, డైనింగ్ హాల్, మూత్రశాలలు, ప్రహరీల నిర్మాణం, కరెంట్, తాగునీటి వసతి కల్పించడంతో బడులు కళకళలాడుతున్నాయని చెప్పారు. ఈ క్రమంలో పిల్లల తల్లిదండ్రులకు సర్కారు స్కూళ్లపై నమ్మకం పెరిగిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో విద్యారంగం నిర్వీర్యమైందని విమర్శించారు. ఇప్పుడు ఎన్నికలు రాగానే బూటకపు హామీలతో ఊర్లకు వస్తున్నారని మండిపడ్డారు. వారి మాటలను నమ్మితే నిండా మునగడం ఖాయమన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పనిచేసే వారినే ఆదరించాలని కోరారు. తన పదవి కాలంలో నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రంలో ఆదర్శంగా తీర్చిద్దిదానని గుర్తు చేశారు. రచ్చపల్లి నుంచి గోపయ్యపల్లి వరకు రోడ్డు నిర్మాణం, రచ్చపల్లి- రామయ్యపల్లి మధ్య లోలెవల్ వంతెన కానంపల్లిలో వాగుపై వంతెన నిర్మిస్తానని హామీ ఇచ్చారు. కాగా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనను ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తిచేశారు. బతుకమ్మ చీరెలతో నేత కార్మికులకు ఉపాధి దొరికిందని చెప్పారు. కాగా, ధర్మారంలో ఆర్‌బీఎస్ జిల్లా సభ్యుడు పూస్కూరు రామారావు ఇంటిలో జరిగిన అమ్మ భగవాన్ పూజా కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు. అంతకుముందు రచ్చపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు వచ్చిన ఈశ్వర్‌కు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ, జడ్పీటీసీ పూస్కూరు పద్మజ, ప్యాక్స్ చైర్మన్లు ముత్యాల బలరాంరెడ్డి, నోముల వెంకట్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, వైస్ చైర్మన్ చొప్పరి చంద్రయ్య, డైరెక్టర్లు, వైస్ ఎంపీపీ మేడవేని తిరుపతి సర్పంచులు పూస్కూరు జితేందర్‌రావు, మోర సుధాకర్, ఆర్‌బీఎస్ మండల కోఆర్డినేటర్ పాకాల రాజయ్య, జిల్లా సభ్యులు పూస్కూరు రామారావు, ఎగ్గెల స్వామి, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ సలామొద్దీన్, డీఆర్‌డీవో శ్రీధర్, ఎంపీడీవో భీమ జయశీల, ఎంఈవో పినుమల్ల ఛాయాదేవి, ఎంపీటీసీలు తుమ్మల రాంబాబు, బెల్లాల రోజారాణి, ఉప సర్పంచులు ఆవుల లత, చిందం మల్లేశం, వార్డు సభ్యులు, రచ్చపల్లి జడ్పీ హెచ్ఎం రామన్న పాల్గొన్నారు.

## కేటీఆర్ ఆదేశాలతో
# దివ్యాంగుడికి బ్యాటరీ సైకిల్

- కాశయ్యకు అందజేసిన ఎంపీటీసీ, స్థానిక నేతలు

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 4: దివ్యాంగుడు కాశయ్య ఆశ తీరింది. మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు బ్యాటరీ సైకిల్‌ను అందజేశారు. వివరాల్లోకి వెళ్తే.. తంగళ్లపల్లి మండలం గోపాలరావుపల్లెకు చెందిన అలూరి కాశయ్యకు రెండు కాళ్లు పనిచేయవు. 'గిఫ్ట్ ఏ స్మైల్'లో భాగంగా తనకు బ్యాటరీ సైకిల్ అందజేయాలని ఎంపీటీసీ ములిగే దుర్గప్రసాద్‌ను కాశయ్య వేడుకున్నాడు. సమస్యను ఎంపీటీసీ, మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లాడు. దీంతో స్పందించిన కేటీఆర్ కలెక్టర్‌ను కలవాలని సూచించారు. మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు కాశయ్యకు బ్యాటరీ సైకిల్ మంజూరైంది. ఈ మేరకు బుధవారం స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో కాశయ్యకు బ్యాటరీ సైకిల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కాశయ్య సంతోషం వ్యక్తం చేశారు. మంత్రి కేటీఆర్, కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎంపీటీసీ దుర్గాప్రసాద్, స్థానిక నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ మీరాల భాస్కర్‌యాదవ్, ఉప సర్పంచ్ నక్క సతీశ్‌యాదవ్, గణప సత్తిరెడ్డి, కోడి ప్రశాంత్, సిలువేరి పరశురాములు, తిరుపతి, అభి, నవీన్, గొట్ల ఐలయ్య యాదవ్, అలూరి మల్లారెడ్డి ఉన్నారు.



గోపాలరావుపల్లెలో దివ్యాంగుడు కాశయ్యకు బ్యాటరీ సైకిల్‌ను అందజేస్తున్న ఎంపీటీసీ దుర్గాప్రసాద్, ప్రజాప్రతినిధులు

# గోరంటాలలో అధునాతన రైస్‌మిల్లు

- ₹3 30 కోట్లతో 4 టన్నుల సామర్థ్యంతో ఏర్పాటు
- గంభీరావుపేట పీఏసీఎస్, నాబర్డు సౌజన్యంతో నిర్మాణం
- రాష్ట్రంలో మొట్ట మొదటి పైలట్ ప్రాజెక్టు
- నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

గంభీరావుపేట, అక్టోబర్ 4: గోరంటాలలో అధునాతన రైస్‌మిల్లు ఏర్పాటు చేస్తున్నామని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు ప్రకటించారు. రాష్ట్రంలోనే మొదటిసారి పైలెట్ ప్రాజెక్టులో భాగంగా అత్యాధునిక మిషన్లతో నిర్మిస్తున్నామని చెప్పారు. గంభీరావుపేట మండలం గోరంటాలలో బుధవారం రైస్‌మిల్లు నిర్మాణ పనులు. నర్మాలలో ₹25 లక్షలతో చేపట్టనున్న గ్రంథాలయ భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ₹3.30 కోట్లతో 4 టన్నుల సామర్థ్యంతో రైస్‌మిల్లును నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. దీని ద్వారా ఈ ప్రాంత రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ సహకారం, మంత్రి కేటీఆర్ ప్రోద్బలంతో పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో టీడీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నేత చీటి నర్సింగారావు, ఎంపీపీ వంగ కరుణ, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, సర్పంచ్‌లు కొలుముల అంజమ్మ, ఎడబోయిన రాజు, ఆర్బీఎస్ జిల్లా కోఆర్డినేటర్ గడ్డం నర్సయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, నాబార్డు డీఎం మనోహర్ రెడ్డి, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణ రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, ఉప సర్పంచులు శోభారాణి, తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ బాలమణి, ఆర్‌బీఎస్ చైర్మన్ రాజేందర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎర్ర రామాంజగౌడ్, సీఈవో రాజిరెడ్డి, సలహాదారు పురం సత్యంరావు, జడ్పీకోఆప్షన్ అహ్మద్, నేతలు వంగ సురేందర్‌రెడ్డి, కొలుముల బాల్‌రెడ్డి, సురేందర్, అంజిరెడ్డి, కమ్మరి రాజారాం, వహీద్, చెవుల మల్లేశం, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.



గంభీరావుపేట మండలం గోరంటాలలో రైస్‌మిల్లు నిర్మాణ పనులను ప్రారంభించి మాట్లాడుతున్న కొండూరి రవీందర్‌రావు

# నగరంలో నైట్ ఫుడ్ బజార్లు

- శాతవాహన యూనివర్సిటీ వద్ద ఏర్పాటు
- నాలుగు వెజ్, నాలుగు నాన్‌వెజ్ స్టాళ్లు
- కరీంనగర్ బల్దియా ఆధ్వర్యంలో సిద్ధం
- నేడు గంగుల చేతులమీదుగా ప్రారంభం

కరీంనగర్ కార్పొరేషన్, అక్టోబర్ 4: కరీంనగరం సరికొత్తగా మారుతున్నది. మహానగరాలకు ఏమాత్రం తీసిపోని విధంగా అభివృద్ధిలో పరుగులు పెడుతున్నది. నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న పనులతో ఆకర్షణీయంగా కనిపిస్తున్నది. ఇప్పటికే ప్రజల ఆహ్లాదం, ఆరోగ్యానికి ఓపెన్ జిమ్‌లు, పార్కులు ఏర్పాటు చేసిన బల్దియా, పెద్ద పెద్ద నగరాల్లో కనిపించే నైట్ ఫుడ్ బజార్లను తీసుకొస్తున్నది. తాజాగా శాతవాహన యూనివర్సిటీ వద్ద సకల సదుపాయాలతో ఏర్పాటు చేసింది. అందులో నాలుగు వెజ్ స్టాల్స్, నాలుగు నాన్ వెజ్ స్టాల్స్‌ను నెలకొల్పారు. వినియోగదారులు కూర్చునేందుకు ప్రత్యేకంగా ఏర్పాట్లతో పాటు, పిల్లలు ఆడుకునేందుకు ప్రత్యేక ఆట వస్తువులను సిద్ధం చేశారు. ఇంకా మహిళలు, పురుషులకు వేర్వేరుగా మూత్రశాలలు కూడా నిర్మించారు. ఎవరికీ ఏ ఇబ్బంది రాకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వాహనాల పార్కింగ్ కోసం స్థలం కేటాయించారు. అయితే ఈ స్టాల్స్‌ను ఇటీవలే ఓపెన్ వేలం ద్వారా వ్యాపారులకు అప్పగించారు. గురువారం సాయంత్రం ఈ ఫుడ్ బజార్‌ను మంత్రి గంగుల కమలాకర్ ప్రారంభించనుండగా, అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అయితే ఈ మార్కెట్ రోజూ సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు నిర్వహించనుండగా, వివిధ రకాల బిర్యానీ సహా వివిధ రకాల ఫుడ్ ఐటమ్స్, స్నాక్స్, స్టార్టర్స్ దొరకనున్నాయి.

### సకల సౌకర్యాలతో నైట్ ఫుడ్ బజార్లు


రోజంతా పనుల్లో బీజీగా ఉండే ప్రజలు, రాత్రి పూట జర్నీలు చేసేవారు భోజనం చేసేందుకు యూనివర్సిటీ వద్ద నైట్ ఫుడ్ బజార్లు ఏర్పాటు చేశాం. అన్ని సదుపాయాలతో సిద్ధం చేశాం. నాణ్యమైన ఆహారం అందించేలా చూడాలని వ్యాపారులకు సూచించాం. రాత్రిళ్లు ఇక్కడికి వచ్చే ప్రజల రక్షణకు సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేశాం. ఈ ఫుడ్ బజార్‌ను నగర ప్రజలందరూ వినియోగించుకోవాలి.

**- వై సునీల్‌రావు, కరీంనగర్ మేయర్**

# ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్, అక్టోబర్ 4: సీఎం కేసీఆర్ మహిళలకు మేనమామ కట్నంలా బతకమ్మ చీరలను అందిస్తున్నారని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్‌లో ఆడబిడ్డలకు రూ.20 కోట్లతో నిర్మించిన డబల్ బెడ్రూం ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలను ఎమ్మెల్సీ ఎల్ రమణ, జడ్పీ చైర్మన్ దావ వసంత, గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్‌తో కలిసి ఆయన అందజేశారు. అనంతరం గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళలకు బతుకమ్మ చీరలను, విద్యార్థులకు క్రీడా పరికరాలను అందజేశారు. అలాగే రూ.20 లక్షలతో గ్రామపంచాయతీ భవనానికి, రూ.10 లక్షలతో డ్రైనేజీ నిర్మాణానికి, రూ. 8లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడారు. కేసీఆర్ అంటే ఒక నమ్మకమని, ఆయనపై ప్రజలకు కొండంత భరోసా ఉందన్నారు. లక్ష్మీపూర్‌లో రూ.కోటికి పైగా నిధులతో రహదారులు నిర్మించామని గుర్తు చేశారు. 'కంటి ముందు అభివృద్ధి.. ఇంటి ముందు అభ్యర్థి' బీఆర్ఎస్ నినాదమని పేర్కొన్నారు. కవిత కృషితో ప్రపంచ వ్యాప్తంగా బతుకమ్మ పండుగకు ఆదరణ వచ్చిందన్నారు. సీడ్ ప్రాసెస్ యూనిట్ ఏర్పాటుతో రైతులకు లాభమన్నారు. ఉమ్మడి కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ మాట్లాడారు. నిరంతరం ప్రజల మధ్య ఉండి, రాజకీయ అనుభవం కలిగిన డా.సంజయ్ కుమార్‌ను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్రప్రసాద్, సర్పంచ్ చెరుకు జాన్, ఎంపీటీసీ సునీతాలక్ష్మణ్, పీఏసీఎస్ చైర్మన్లు మహిపాల్‌రెడ్డి, సందీప్ రావు, రైతు బంధు సమితి మండల కన్వీనర్ నక్కల రవీందర్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రాజిరెడ్డి, ఎంపీడీవో రాజేశ్వరి, డీఈ మిలింద్, ఎంపీవో రవిబాబు, గ్రామ శాఖ అధ్యక్షుడు సత్తిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ చిన్న గంగయ్య, ఏఈ రాజమల్లయ్య, నాయకులు చంద్రారెడ్డి, లక్ష్మణ్ పాల్గొన్నారు.



మహిళలకు డబల్ బెడ్రూం ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేస్తున్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్